# 52

# గొప్ప ఆహ్వానము

## (యెషయా 55)

ఆశీర్వాదములు గూర్చిన గొప్ప అధ్యాయం (54వ అధ్యాయం) తరువాత ఇశ్రాయేలునకు అనుగ్రహించుటకు దేవుని చేత ప్రతిపాదింపబడిన ఆశీర్వాదములను వారు అంగీకరించవలెనని ఆమెను విన్నవించుకొనిన ఒక అధ్యాయం వచ్చుచున్నది. ఈ పిలుపులో వ్యక్తమగుచున్న మనఃపూర్వకమైన ఆపేక్ష, ఉపయోగింపబడుచున్న విధివాచకములలో (మొదటి మూడు వచనములలో పది విధివాచకములున్నవి) కనబడుచున్నది. దేవుని యొద్దకు రావలెనని ఇవ్వబడుచున్న ఆహ్వానము మొదటి పేరాగ్రాపులో వ్రాయబడి యున్నది (వచనాలు 1-5), ఆ తరువాత మిగిలిన అధ్యాయమంతటిలో దేవుని యొద్దకే తిరిగి రావలెనని ఆవేశపూరితమైన ఒక విజ్ఞప్తి చేయబడుచున్నది (వచనాలు 6-13).

### "దేవుని యొద్దకు రండి" (55:1-5)

ఈ అధ్యాయం "(సమస్త మానవాళి) ఆయన యొద్దకు వచ్చి ఆయన యొద్ద దొరుకు విశ్రాంతి పొందుకొనవలెనని" యేసు ఇచ్చుచున్న ఆహ్వానమునకును (మత్తయి 11:28-30), వివాహ విందుకు రావలెనని ఇవ్వబడుచున్న ఆహ్వానమునకును (మత్తయి 22:1-14) యూదులకును అన్యజనులకును సమృద్ధిగా అనుగ్రహింపబడు దేవుని కృపను అందుకొనవలెనని ఇవ్వబడుచున్న ఆహ్వానమునకును (అపొస్తలుల కార్యములు 15:11) ముందు ఛాయగా ఉంటున్నది" అని హోమర్ హెయ్‌లీ చెప్పుచున్నాడు.[1] పూర్వాపర సంబంధంలో, ఇశ్రాయేలు పునఃస్థాపితము కొరకైన నిరీక్షణను యెషయా సంబోధించుచుండెను. ఏదిఏమైనా, యెషయా సందేశము దీనంతటిని మించినదై క్రీస్తు సువార్త ద్వారా సమస్త మానవాళికి సార్వత్రిక అన్వయింపై యున్నది. క్లైడ్ ఎమ్. వుడ్స్ ఇలా చెప్పుచున్నాడు, "అందమైన ఈ ప్రవచన దివ్యవాక్కు దైవికమైన కృపను, మానవ ప్రతిస్పందనను మరియు పునఃరుద్ధరణ నిశ్చయతను ఉద్ఘాటించి చెప్పుచున్నది."[2]

దప్పిగొనినవారలారా, నీళ్లయొద్దకు రండి
రూకలులేనివారలారా, మీరు వచ్చి కొని భోజనము
    చేయుడి.
రండి, రూకలు లేకపోయినను ఏమియు నియ్యకయే
    ద్రాక్షారసమును పాలను కొనుడి.
ఆహారము కానిదానికొరకు మీరేల రూకలిచ్చెదరు?
సంతుష్టి కలుగజేయనిదానికొరకు మీ కష్టార్జితమును
    ఎందుకు వ్యయపరచెదరు?
నా మాట జాగ్రత్తగా ఆలకించి మంచి పదార్థము భుజించుడి
మీ ప్రాణము సారమైనదానియందు సుఖింపనియ్యుడి.

చెవియొగ్గి నాయొద్దకు రండి
మీరు వినినయెడల మీరు బ్రదుకుదురు
నేను మీతో నిత్యనిబంధన చేసెదను
దావీదునకు చూపిన శాశ్వతకృపను మీకు చూపుదును.
ఇదిగో జనములకు సాక్షిగా అతని నియమించితిని
జనములకు రాజుగాను అధిపతిగాను అతని నియమించితిని
నీవెరుగని జనులను నీవు పిలిచెదవు
నిన్నెరుగని జనులు యెహోవా నిన్ను మహిమపరచగా చూచి
నీ దేవుడైన యెహోవానుబట్టి ఇశ్రాయేలు పరిశుద్ధ దేవునిబట్టి
నీయొద్దకు పరుగెత్తి వచ్చెదరు.

మొదటి వచనంలోని వచన ప్రారంభంలో, "ఓ!" అను భావమునిచ్చు (*hoy*), దప్పిగొనినవారలారా! … రూకలులేనివారలారా! ఆశ్చర్యార్థకం దాని వెనువెంట నున్న ఆరు విధివాచకముల వైపు (ఆనతుల వైపు) మన దృష్టిని ఆకర్షించుచున్నది.[3] ప్రతి "రండి" – దేవుడు ఒక విశిష్టమైన మానవ అవసరతను నెరవేర్చునట్లు అనుమతించుటకు ఆయన అందించుచున్న ఆహ్వానమగుచున్నది. "నీళ్ల యొద్దకు రండి." – దాహముగొనుచున్నవారు జీవ జలము కొరకు తృష్ణగొనుట గూర్చి ఉద్ఘాటించి చెప్పుచున్నది.[4] "రూకలులేనివారలారా, … రండి" – అవసరములో నున్నవారు నిరుపేదలని గుర్తించుచున్నది. "రండి, రూకలు లేకపోయినను ఏమియు ఇయ్యకయే ద్రాక్షారసమును పాలను కొనుడి" – అతనికివ్వబడుచున్న ఆహ్వానమై యున్నది. సమకూర్చబడుచున్న ఆహారము మరియు పానీయము కొరకు మరొకరెవరో వెల చెల్లించారని ఈ మాటలు సూచించుచున్నవి. ఈ "మరొకరెవరో" మరెవరో కాదు, మన విమోచనము కొరకు తన రక్తమును క్రయధనముగా ధారపోసినవాడు, ప్రభువైన యేసు క్రీస్తే (రోమీయులకు 5:9; ఎఫెస్సీయులకు 1:7). ఈ రూపకములన్నియును దేవుని రక్షణ గూర్చిన అలంకారములై యున్నవి.

దేవుడు, ప్రవక్తయైన యెషయా ద్వారా, 2వ వచనంలో శరీర సంబంధమైన ఆకలిని తృప్తిపరచు భౌతిక ఆహారముగూర్చి మాటలాడుట లేదు. మరి విశేషంగా, ఆధ్యాత్మిక జీవశక్తికి అవసరమైయున్న ఆధ్యాత్మిక ఆహారము గూర్చి ప్రస్తావించుచున్నాడు.[5] "నా మాట జాగ్రత్తగా ఆలకించి, మంచి పదార్థము భుజించుడి" – దేవుని చిత్తము గూర్చి శ్రద్ధ వహించుచు అదేపనిగా కొనసాగుచుండు అలవాటును సూచించుచున్నది. ఇశ్రాయేలీయుల సమస్య ఏమైయుండినదనగా వారు దేవుడు మరియు దేవుని ప్రవక్త తప్ప, ఇతరులెవరు చెప్పినా ఏమి చెప్పినా ఆలకించుచుండిరి!

3వ వచనం గూర్చి యింకా కొంచెం ఎక్కువ వివరమైన అక్షరార్థ అనువాదము పాత నిబంధన ఒడంబడిక సంబంధమైన భావమును నొక్కివక్కాణించుచున్నది: "చెవియొగ్గి ఆలకించుచు నా యొద్దకు రండి. మీ ఆత్మ జీవించునట్లు ఆలకించుడి, నేను దావీదుతో చేసిన విశ్వసనీయమైన నిబంధన–ప్రేమల వంటి (నా) ఒక నిత్య నిబంధనను మీతో చేయుదును." ఈ వచనము యొక్క నేపథ్యం, దేవుడు "దావీదు పట్ల కనుపర్చిన కృపాతిశయము" గూర్చిన ఒక స్తుతి సంకీర్తనమునకు (కీర్తనలు 89:1–4, 19–29, 33–37). ప్రాథమిక నిర్మాణము సమకూర్చబడునట్లు దేవుడు దావీదుకిచ్చిన వాగ్దానములో ఉన్నది (2 సమూయేలు 7:8–16).

ఈ వాగ్దానము మెస్సీయలో, అనగా యేసు క్రీస్తులో నెరవేరినది (అపొస్తలుల కార్యములు 13:32–34).

"ఇదిగో జనములకు సాక్షిగా అతనిని నియమించితిని" అని దేవుడు సెలవిచ్చుచున్నాడు (వచనం 4). దావీదు ఒక సాక్షియై యున్నాడని పాత నిబంధన చారిత్రాత్మక గ్రంథములలో ఎన్నడునూ చెప్పబడలేదు. ఏదిఏమైనా, దేవుని విశ్వసనీయతకు దావీదు మరియు అతని సంతానము, అనగా మెస్సీయ, సాక్ష్యమిచ్చుచున్నారు. ఇశ్రాయేలుతో పాటు, దేవుడు దావీదుకిచ్చిన వాగ్దానమును ఆయన నెరవేర్చుట ద్వారా ఒక జనాంగము (అన్యుల) ఆయన యొద్దకు ఆకర్షింపబడును (వచనం 5).

## "వెదకుడి, వేడుకొనుడి, మరియు వెనుకకు మళ్లుడి" (55:6–13)

దేవుడు అద్భుతరీతిగా సమకూర్చిన విషయముల ఆధారంగా తరువాతి వచనములు పశ్చాత్తాపమునకు పిలుపునిచ్చుచున్నవి. ఈ పిలుపు ఒక ప్రక్క బబులోనులో చెరగా నున్నవారికి సంబోధింపబడియుండగా, మరొక ప్రక్క అది వారికొరకు మాత్రమేగాక దేవునితో సత్సంబంధమును కలిగియుండవలెనని కోరుకొను వారికందరికినీ ఇవ్వబడినదై యున్నది.

యెహోవా మీకు దొరకు కాలమునందు ఆయనను
  వెదకుడి
ఆయన సమీపములో ఉండగా ఆయనను
  వేడుకొనుడి
భక్తిహీనులు తమ మార్గమును విడువవలెను
దుష్టులు తమ తలంపులను మానవలెను
వారు యెహోవావైపు తిరిగినయెడల ఆయన
  వారియందు జాలిపడును
వారు మన దేవునివైపు తిరిగినయెడల ఆయన బహుగా క్షమించును.

"దేవుని వెదకుడి ... ఆయనను వేడుకొనుడి" అని ప్రవక్త ప్రోత్సాహించుచున్నాడు (వచనం 6). "వెదకుడి"లో "దేవుడైన యెహోవా" యొద్దకు నిబద్ధతతో వచ్చుట అను భావము దాగియున్నది. "దొరుకు" అనునది హెబ్రీ భాషలో ఒక 'నిఫాల్' అసమాపక క్రియా పదమై యున్నది[6] మరియు "దొరుకునట్లు ఆయన తనను తానే అనుమతించుట" అని దానిని అనువదింపవచ్చును. చొరవ తీసుకొని మొదట మొదలుపెట్టువాడు, మనము ఆయన యొద్దకు వచ్చునట్లు మనలను అనుమతించువాడు, ఆయనే.

పశ్చాత్తాపము యొక్క ఇరు పార్శ్వములు 7వ వచనంలో కనబడుచున్నవి: "విడుచుట" మరియు "తిరుగుట" "దుష్టుడు," (వాడు) "చెరుపు చేయువాడు," (వాడు) "దుష్టుడైనవాడు," (వాడు) "ఇబ్బంది కలుగజేయువాడు." "దుష్టత్వము"నకు 'aven హెబ్రీ పదమై యున్నది. జే. అలెక్ మోటెయిర్ ఈ పదము యొక్క సారాంశమును ఇలా వివరిస్తున్నాడు:

> ... *'awen [or 'aven]* నకు అనేక కోణాలున్నాయి. ఇతరులకు ఇబ్బంది కలిగించువారు ("చెరుపు చేయువారు" – 26 సార్లు; ఉదా. ఆదికాండము 35:18); మరియు దేవునికి కోపము

పుట్టించువారు (18 సార్లు: ఉదా. యోబు 11:11); అసత్యపు ఆరాధనలు చేయువారు (8 సార్లు; ఉదా. జెకర్యా 10:2) వారి జీవితములో ఎదుర్కొను ఇబ్బందుల గూర్చి ఈ పదము వాడబడుచున్నది. ఈ విధంగా ఇటువంటి వాక్యభాగముల సందర్భములో, ప్రజలు దేవునిని కాదని దారితప్పిన ప్రతి కోణములో నుండి దేవుని యొద్దకు తిరిగి వచ్చునట్లు పిలుపునిచ్చుటకు ఇదొక ఉపయోగకరమైన పదమై యున్నది.[7]

"త్రోవలు" మరియు "తలంపులు" ఒకరి జీవితంలోని ప్రవర్తనను మరియు మనస్సులోనికి వచ్చి క్రియా రూపందాల్చు ఆలోచనల మానసిక ప్రక్రియలను వర్ణించుచున్నవి. పశ్చాత్తాపపడువారికి "జాలి" మరియు సమృద్ధియైన "క్షమాపణ" వాగ్దానము చేయబడియున్నవి.

నా తలంపులు మీ తలంపులవంటివి కావు
మీ త్రోవలు నా త్రోవలవంటివి కావు
ఇదే యెహోవా వాక్కు.
ఆకాశములు భూమికిపైన ఎంత యెత్తుగా ఉన్నవో
మీ మార్గములకంటె నా మార్గములు
మీ తలంపులకంటె నా తలంపులు అంత యెత్తుగా ఉన్నవి.
వర్షమును హిమమును ఆశాశమునుండి వచ్చి అక్కడికి
    ఏలాగు మరలక
భూమిని తడిపి విత్తువానికి విత్తనమును
భుజించువానికి ఆహారమును కలగుటకై అది చిగిర్చి
    వర్ధిల్లునట్లు చేయునో
ఆలాగే నా నోటనుండి వచ్చువచనమును ఉండును
నిష్ఫలముగా నాయొద్దకు మరలక
అది నాకు అనుకూలమైనదాని నెరవేర్చును
నేను పంపిన కార్యమును సఫలముచేయును
మీరు సంతోషముగా బయలువెళ్లుదురు
సమాధానము పొంది తోడుకొని పోబడుదురు
మీ యెదుట పర్వతములును మెట్టలును సంగీతనాదము చేయును
పొలములోని చెట్లన్నియు చప్పట్లు కొట్టును.
ముండ్లచెట్లకు బదులుగా దేవదారువృక్షములు మొలుచును
దురదగొండిచెట్లకు బదులుగా గొంజివృక్షములు ఎదుగును
అది యెహోవాకు ఖ్యాతిగాను
ఆయనకు కొట్టివేయబడని నిత్యమైన జ్ఞాపక సూచన
గాను ఉండును.

8 మరియు 9 వచనములు ప్రతి క్రైస్తవ విశ్వాసి మనస్సులో చెరపలేని విధంగా చెక్కబడవలసియున్న సత్యమును వక్కాణించుచున్నవి. ప్రాముఖ్యమైన ఈ సత్యమును సొలొమోను అర్థంచేసికొన్నాడు గనుక ఆయన దీనిని రెండు పర్యాయములు నివేదించాడు: "ఒకని యెదుట సరియైనదిగా కనబడు మార్గము కలదు, అయితే తుదకు అది మరణమునకు త్రోవతీయును" (సామెతలు 14:12; 16:25). ఇస్కరియోతు యూదా చేసిన పాపము

దేవుని చిత్తమును అలక్ష్యము చేయుచు దాని స్వంత విధానములను మరియు ఆలోచనలను హెచ్చించుచుండినది. నేటి ప్రజల విషయంలో కూడ ఇది తరుచుగా వాస్తవమై యున్నది. ఏదిఏమైనా, దేవుడు నమ్మదగినవాడు గనుక ఆయన "విత్తువానికి విత్తనమును తినుటకు ఆహారమును దయచేయుట" ద్వారా యూదాను దీవించుట కొనసాగించును. వారి ధారళ దాతృత్వమునకు దేవుడు ప్రతిఫలమిచ్చునని కొరింథు సంఘమునకు అభయమిచ్చుచూ పౌలు ఈ వచనమును ఉల్లేఖించి రచించాడు (2 కొరింథీయులకు 9:8–10).

భూమిని తడపి ఆహారము కలుగుటకై వర్షము మరియు హిమము ఎంత ప్రాముఖ్యమో తెలుపుటకు వ్యవసాయ సంబంధిత సాదృశ్యమును ఉపయోగించుచు (వచనాలు 10, 11), దేవుని వాక్యము యొక్క జీవంపోయు దృక్పథము గూర్చిన ప్రాముఖ్యతను యెషయా ఉదహరణంగా చిత్రీకరించాడు. ఇది "ప్రాతిపదికయైన ప్రత్యక్షత"కు సంబంధించిన ఒక ఘోషణయై యున్నది: దేవుని అంతరంగములో ఆవిర్భవించి బయలుపర్చబడిన వాక్యము, మాట రూపములోను లిఖిత రూపములోను దైవికముగా నియామకము చేయుబడిన వ్యక్తుల ద్వారా మానవుని యొద్దకు వచ్చినది (2 తిమోతి 3:16–17). "అది నేను పంపిన కార్యమును సఫలము చేయుచు" దేవుని నోటి మాట/వాక్కు దేవుడు ఉద్దేశించిన దానిని ఎల్లప్పుడు నెరవేర్చును.

అలాగైతే "నేను దీనిని నమ్ముచున్నానా?" అనునది మనలను మనము అడుగుకొనవలసిన ప్రశ్నయై యున్నది. మనము నమ్ముచున్నట్లయితే, మనము బైబిలునందు శ్రద్ధాళు గల విద్యార్థులమై యుండవలెను; ఏలయనగా దేవుని చిత్తము బయలుపర్చబడినది అందులోనే. బైబిలు సంబంధమైన అజ్ఞానము నేటి క్రైస్తవ కుటుంబములలోను సంఘములలోను నెలకొనియున్న బహు భారీ సమస్యయై యున్నది. పిల్లలను "ప్రభువు యొక్క శిక్షలోను బోధలోను" పెంచిపోషించాల్సిన బాధ్యత తలిదండ్రులపై నున్నది (ఎఫెసీయులకు 6:4). మనము పాఠశాలల్లో నేర్పించబడు పాఠాలను అధ్యయనం చేయుటలోగాని వివిధములైన నిపుణతలను అభ్యసించుటలోగాని ఎంత తీవ్రమైన ఆందోళన చెందుచున్నవారమై యుందుమో అంతకు మించి బైబిలును అధ్యాయనం చేయుటలో అందోళన చెందుచున్నవారమై యుండవలసిన అవసరత ఎంతైనా ఉన్నది.

బయలుపర్చబడిన దేవుని చిత్తమునకు లోబడుట వలనను దేవుని మార్గములలో నడుచుట వలనను కలుగు ఫలితములు 12 మరియు 13 వచనములలో తెలుపబడియున్నవి: "మీరు సంతోషముగా బయలువెళ్లుదురు మరియు సమాధానము పొంది తోడుకొని పోబడుదురు." భూమి సహితము రూపకాలంకార యుక్తముగా దేవుని దీవెనలయందానందించుచు వేడుక చేసికొనుటకు తోడగును: "మీ యెదుట పర్వతములును మెట్టలును సంగీతనాదము చేయును, పొలములోని చెట్లన్నియు చప్పట్లు కొట్టును" అని యెషయా వ్రాయుచున్నాడు. దేవుడు తన ద్రాక్షాతోటను శుద్ధిచేయక పారతో త్రవ్వించక విడిచిపెట్టినప్పుడు, అడవిజాతి పొదలు మరియు ముండ్ల పొదలు మొలిచినవి (యెషయా 5:5, 6); కానీ వీటి స్థానములోనే ఇప్పుడు దేవదారు వృక్షములు మరియు గొంజివృక్షములు – సతతహరితంగా ఎప్పుడూ కళకళలాడుచుండు ఈ రెండూ కూడ ఇక్కడ జీవమునకు ప్రతీకలుగా నున్నవి – మొలుచును. గొంజి వృక్షముల కొమ్మలు పర్ణశాలల పండుగ సమయంలో పర్ణశాలలు వేయుటకు ఉపయోగింపబడినవి (నెహెమ్యా 8:15). దేవదారు వృక్షము దేవుని సన్నిధి ప్రసన్నతకు ప్రతీకగా హోషేయ చేత

పేర్కొనబడినది (హోషేయ 14:8).

---

సూచనలు

[1]Homer Hailey, *A Commentary on Isaiah* (Grand Rapids, Mich.: Baker Book House, 1985; reprint, Louisville, Ky.: Religious Supply, 1992), 451. [2]Clyde M. Woods, *People's Old Testament Notes: Isaiah* (Henderson, Tenn.: Woods Publications, 2002), 242. [3]"రండి" (3 సార్లు), "కొని," "భుజించు." [4]ప్రకటన 21:6. [5]యోహాను 4:32–34; 6:27; హెబ్రీయులకు 5:12–14. [6]"నిఫల్" హెబ్రీ భాషలో మామూలు కర్మార్థకం అయియున్నది. [7]J. Alec Motyer, *The Prophecy of Isaish: An Introduction & Commentary* (Downer's Grove, Ill.: InterVarsity Press, 1993), 457.

---

## వాక్యభాగాన్ని బోధించుట

**ఎడ్డీ క్లోయర్**

---

### ❖❖❖ దేవుని సమృద్ధిని పొందుకొనుట ❖❖❖
### (అధ్యాయం 55)

దేవుడు మనకు తన సమృద్ధియైన ఆశీర్వాదములను, క్షమాపణను మరియు సహవాసమును అనుగ్రహించుచున్నాడు – అయితే వాటిని మనము పొందుకొనవలెను. ఆయన అనుగ్రహిస్తాడు, కానీ మనము ఆయన అనుగ్రహించువాటిని అందుకొనవలసి యున్నది. ఏదైనా ఒక బహుమానము అది పొందుకొనబడునంత వరకు కూడ అది నిజమైన బహుమానమై యుండదు. తృష్ణగొనియున్న ఆత్మ యెదుట ఆయన తృప్తినిచ్చు తన జలములనుంచును, కానీ తృష్ణగొనుచుండువారు తృప్తిచెందవలెనంటే వారు ఆయన యొద్దకు వచ్చి ఆ జలమును త్రాగవలెను. మనము దేవుడనుగ్రహించు అదనపు ఔదార్యములను ఎలా పొందుకొంటాము మరియు ఎలా అంగీకరిస్తాము?

*మొదటిదిగా, ఆయన అనుగ్రహము గూర్చి ఆలకించవలెను.* "చెవియొగ్గి నాయొద్దకు రండి. మీరు వినినయెడల, మీరు బ్రదుకుదురు; నేను మీతో నిత్య నిబంధన చేసెదను, దావీదునకు చూపిన శాశ్వతకృపను మీకు చూపుదును" అని ఆయన సెలవిచ్చుచున్నాడు (వచనం 3), దేవుని అంగీకరించుటలో హేతుబద్ధమైన వివేకము, ఆయన చిత్తమును గూర్చిన గ్రహింపు, మరియు ఆయన యొద్దకు వచ్చుటలో గల ఆయన ప్రణాళిక పట్ల విధేయత ఉండవలెను. దేవుడు మన వినగల చెవులను, మననం చేయగల మనస్సును, మరియు మన సుస్పష్టమైన ఆలోచనా ధోరణిని కోరుచున్నాడు.

*రెండవదిగా, దేవుని గూర్చిన ఈ అవగాహన ద్వారా, మనము వాస్తవము యొక్క ఒక క్రొత్త స్థాయీ వరకు లేవవలెను.* "ఆహారము కాని దాని కొరకు మీరేల రూకలిచ్చెదరు? సంతుష్టి కలుగజేయనిదాని కొరకు మీ కష్టార్జితమును ఎందుకు వ్యయపరచెదరు?" అని ఆయన మనలను అడుగుచున్నాడు (వచనం 2ఎ). ఈ లోకము యొక్క పైపై మెరుపులు, లేక బాహ్య శోభ, గాలికి ఎగిరిపోవు నిష్ప్రయోజనమైన పొట్టు వంటిదే. అది కొనలేదు, రక్షించలేదు, లేక భరించలేదు. దేవుడు మనలను వాస్తవమైన అర్హత గల అంగీకారమునకు

నడిపిస్తాడు. “రూకలు లేనివారలరా, మీరు వచ్చి కొని భోజనము చేయుడి. రండి, రూకలు లేకపోయినను ఏమియు ఇయ్యకయే ద్రాక్షరసమును పాలను కొనుడి” అని ఆయన మనకు విజ్ఞప్తిచేయుచున్నాడు (వచనం 1బి). దేవుడు అనుగ్రహించు దానిని డబ్బులు పెట్టి కొనలేము; ఏదిఏమైనా, అది ఐహిక విలువలన్నిటి కంటెను అత్యున్నతమైనదై యున్నది. యథార్థమైన బుద్ధిస్థిరత గల పరిసరములలోనికి, నిజమైనదై యున్న ప్రదేశములోనికి మనము పరుగిడి రావలెనని దేవుడు మనలను అడుగుచున్నాడు.

*మూడవదిగా, ఇవ్వబడిన బహుమానమును అత్యావశ్యకముగా కాపాడుకొనవలెనను తొందరపాటుతో కూడిన ఇట్టి తెలివిని మనము తగు విధంగా సద్వినియోగము చేసికొనవలెను.* అందించబడుచున్న ఆహ్వానము అంత ప్రాముఖ్యమైనది కాదను తలంపును ఆలస్యంచేయువాడు వ్యక్తము చేయుచున్నాడు. “యెహోవా మీకు దొరుకు కాలమునందు ఆయనను వెదకుడి; ఆయన సమీపములో ఉండగా ఆయనను వేడుకొనుడి” అని దేవుడు సెలవిచ్చుచున్నాడు (వచనం 6). ప్రస్తుతము అందుబాటులో నున్నది అది ఇక ముందు కూడ అందుబాటులో ఉంటుందను హామీ ఏమీ ఇవ్వడంలేదు. ఆయన యొక్క వర్తమాన సామీప్యము అనిశ్చితమైన సామీప్యమని అర్థంచేసికొనబడకూడదు. నేడే చేయబడవలసిన దానిని రేపటకి వాయిదా వేయవద్దు. నిజముగా విలువైనదేదో అది ప్రథమ ప్రాధాన్యతయని ఎంచుటకు జాగ్రత్తపడవలెను.

*నాలుగవదిగా, ఆయనిచ్చు బహుమానమును అంగీకరించుట అనగా “విడిచిపెట్టుట” అని ఒక్క మాటలో చెప్పుకొనవచ్చును.* కృతనిశ్చయంతో కూడిన ఒక మలుపు అవసరమై యున్నది. “ఆయన చేయుచున్న విజ్ఞప్తిని మరొక పరాయ్యము గమనించండి: భక్తిహీనులు తమ మార్గమును విడువవలెను దుష్టులు తమ తలంపులను మానవలెను; వారు యెహోవా వైపు తిరిగిన యెడల, ఆయన వారి యందు జాలిపడును, వారు మన దేవునివైపు తిరిగిన యెడల ఆయన బహుగా క్షమించును” (వచనం 7). ఆలోచించుట మరియు చర్యలు చేపట్టుట గూర్చిన పాత విధానము నిరాకరింపబడవలెను మరియు మొదట్లో ఆశించినంత పనికివచ్చునదిగా ఉండక రోజులు దొర్లిపోయిన కొలది మరింత అప్రయోజనమైనదిగా తయారైన ఒక పాత కోటును ఒకరు పారవేసినట్లుగా పారవేయవలెను.

ఆయన యొద్దకు వచ్చువారి కొరకు – ఆలకించి, అంగీకరించి మరియు విడిచిపెట్టి వచ్చినవారి కొరకు – జాలి, విస్తరింపజేయబడి మానవ అవగాహనను అధిగమించు కనికరము కనుపర్చబడును. “నా తలంపులు మీ తలంపులవంటివి కావు, మీ త్రోవలు నా త్రోవలవంటివి కావు ... ఆకాశములు భూమికి పైన ఎంత ఎత్తుగా ఉన్నవో, మీ మార్గముల కంటే నా మార్గములు మీ తలంపుల కంటే నా తలంపులు అంత యెత్తుగా ఉన్నవి” అని దేవుడు సెలవిచ్చుచున్నాడు (వచనాలు 8, 9). ఒకరిని ఎలా క్షమించాలో వారికి మన కటాక్షమును ఎలా చూపాలో మనకు తెలియదు. మనము గట్టిగా ముడుచుకొనిన పిడికిళ్లు పైకెత్తుచున్నాము, కానీ దేవుడు తెరువబడియున్న తన కృపామయమైన హృదయంతో మనలను కలిసికొనుటకు మన యొద్దకు పరుగెత్తుకొని వచ్చుచున్నాడు. ఆయన మనలను అసూయతో అసహ్యించుకొంటూ క్షమించడు; ఆయన తన దయాదాక్షిణ్యములతో క్షమిస్తాడు. ఎటువంటి జాడనుగాని దాని ఛాయను గని విడిచిపెట్టకుండా, ఆయన పాపము యొక్క ప్రతి అవశేషమును క్షమిస్తాడు.

అపనమ్మకముతో కూడిన మన హృదయములలో యింకా ఏదైనా సందేహమున్నట్లయితే, దేవుడు ఎల్లప్పుడును తానిచ్చిన మాట తప్పదని మనకై మనము మరొకసారి సరిక్రొత్త రీతిలో గుర్తుకు తెచ్చుకొందాము. ఆయన తన నోటి మాటను నిష్ఫలముగా లేదా నిలబెట్టుకొనునను హామీ లేకుండా సెలవియ్యడు. “వర్షమును హిమమును ఆకాశము నుండి వచ్చి, అక్కడికి ఏలాగు మరలక భూమిని తడిపి విత్తువానికి విత్తనమును, భుజించువానికి ఆహారమును కలుగుటకై అది చిగిర్చి వర్ధిల్లునట్లు చేయునో; ఆలాగే నా నోట నుండి వచ్చు వచనమును ఉండును; నిష్ఫలముగా నా యొద్దకు మరలక, అది నాకు అనుకూలమైనదాని నెరవేర్చును, నేను పంపిన కార్యమును సఫలము చేయును” (వచనాలు 10, 11).

దేవుడు తాను సెలవిచ్చిన ప్రకారం ఖచ్చితంగా చేస్తాడని విశ్వసించుచు ఆయన ఆహ్వానమును అంగీకరించువారు ఆయన అనుగ్రహించు గొప్ప ఆశీర్వాదములను అనుభవపూర్వకముగా యెరుగుదురు. “మీరు సంతోషముతో బయలువెళ్లుదురు సమాధానము పొంది తోడుకొనిపోబడుదురు; మీ యెదుట పర్వతములును మెట్టలును సంగీతనాదము చేయును, పోలములోని చెట్లన్నియు చప్పట్లు కొట్టును. ముండ్ల చెట్లకు బదులుగా దేవదారు వృక్షములు మొలుచును, దురదగొండి చెట్లకు బదులుగా గొంజివృక్షములు ఎదుగును. అది యెహోవాకు ఖ్యాతిగాను, ఆయనకు కొట్టివేయబడని నిత్యమైన జ్ఞాపకసూచనగాను ఉండును” (వచనాలు 12, 13). నీవు దేవుని చిరకలాముండు సంపదలను అనుభవించుట మాత్రమే కాదు కానీ నిన్ను చూచువారందరికి దేవుని మంచితనమునకు శాశ్వతమైన సాక్షిగా కూడ ఉందువు.

---

## వాక్యభాగాన్ని వివరించుట

**నీల్ ప్రయర్**

---

### ❖❖❖ అర్థముచేసికొనుటకు అంతుదొరకనివాడు ❖❖❖
### (55:6–9)

నేను లూసియానాలో నున్న ఒక సంఘాన్ని అతిథి ప్రబోధకునిగా సందర్శించినప్పుడు, సంఘస్థుడొకరు తన విశ్వాసము విషయములో ఎదుర్కొనుచుండిన పోరాటముల గూర్చి నాతో మాటలాడుటకు ఆశించాడు. ఆనాటి రాత్రి ఆరాధనలో దైవసందేశమును అందించిన తరువాత స్థానిక ప్రబోధకుడు మరియు నేను ఇద్దరమూ వెళ్లి ఆయనను కలిసికొన్నాము. దేవుడు ఒకరి జీవితంలో ఏదైనా గాని సంభవించుటకు ఎందుకు అనుమతిస్తాడు అంటూ ఆయన రకరకాలైన సందేహాత్మక ప్రశ్నలు అడిగాడు. నేను అతడడిగిన ప్రశ్నలకు ప్రత్యుత్తరముగా, “నాకు తెలియదు,” “... గూర్చి బైబిలు చెప్పుటలేదు” అని చాలా సార్లు జవాబిచ్చాను. చార్లెస్ బి. స్టీఫెన్‌సన్, ఇప్పుడు లుబ్బోక్ క్రైస్తవ విశ్వవిద్యాలయములో బైబిల్ ఆచార్యుడుగా పనిచేయుచున్నవాడు, ఆ రోజుల్లో ఆ సంఘ ప్రబోధకుడై యుండెను. ఆయన చెప్పిన ఒక విషయాన్ని ఇప్పుడు మీతో పంచుకోవాలనుకుంటున్నాను: “నేను సంపూర్తిగా అర్థం చేసికొనగల ఏ దేవుడైనా అంత ఎక్కువగా ఒక దేవుడై యుండడు.” నేను ప్రతీసారి నా

సతీమణినే సరిగా అర్థంచేసికొనలేను; అసలు నన్ను నేనే అర్థచేసికొనవలెను. అలాగైతే దేవుని వివరించుటకు ఎవరికి సాధ్యామౌతుంది? ఆయన మార్గములుగాని తలంపులుగాని మన అవగాహనకు అల ఉన్నవి గనుక అవి మనకు సంపూర్తిగా అర్థంకావు.